తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
ఆదివారం 14 ఆగస్టు 2022 8 పేజీలు







## ప్రమాణస్వీకారం



హైదరాబాద్ డీఎస్ఎస్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార అభివృద్ధి కార్పోరేషన్(ట్రైకార్) చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.రాంచందర్‌నాయక్‌ను నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు.

# విహారయాత్రలో...విషాదచాయలు

-అక్కంపల్లి జలాశయంలో ముగ్గురు విద్యార్థులు గల్లంతు

-స్థానిక మత్స్యకారుల సహాయంతో మృతదేహాలను వెలికితీత

-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ,సిఐలు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ నాగేశ్వర్‌రావు,సీఐ రవిందర్







మృతుల ఫైల్ ఫోటోలు

పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు13,ప్రభాతవార్త:

సరాదాగా స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన తమ తోటి స్నేహితులు అప్పటిదాక ఏంతో ఆనందంగా గడిపిన స్నేహితులు తిరిగిరాని లోకాన్నికి వెళ్లడంతో విషాదఛాయలు నెలకొన్న సంఘటన నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అక్కంపల్లి జలాశయంలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రమాదావశాత్తు ముగ్గురు విద్యార్థులు గల్లంతైన సంఘటన మండలంలో శనివారం నాడు చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు,స్నేహితులు తెలిపిన వివరాలు ప్రకారం నిజామబాద్ జిల్లాలోని బిచ్కుంద గ్రామాన్నికి చెందిన దిండె ఆకాష్ 20సం,సిరిసిల్ల జిల్లాలోని వేములవాడకు చెందిన బంటు గణేష్ 20సం,లు ఇద్దరు హైద్రాబాద్ లోని చిలుకూరు బాలాజీ కళాశాలలో భీ పార్మసీ చదువుతున్న విద్యార్థులు,మహారాష్ట్రకు చెందిన పండిట్ కృష్ణ 19సం,హైద్రాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతున్నారు.కళాశాలకు వరసగా మూడు రోజులు సెలవులు రావడంతో స్నేహితురాలు ప్రియాంక,కృష్ణ తల్లిదండ్రులు పిఏపల్లి మండలంలోని పుట్టంగండి వద్ద డిఏవి పాఠశాలలో హింది పండిట్‌గా పనిచేస్తు_న్న పండిట్ గజానన్ వద్దకు రెండు రోజుల క్రింతం రావడం జరిగింది,శనివారం నాడు నాగార్జునసాగర్‌కు విహారయాత్రకు వెళ్లి తిరిగి ప్రయాణంలో పుట్టంగండి గ్రామాన్నికి వెళ్లుతున్న తరణంలో మార్గమాద్యలోని పిఏపల్లి మండలంలోని అక్కంపల్లి జలాశాయంలోని స్నేహితులందరు కలిసి ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు ఒకరు మునిగిపోతుండగా కాపాడపోయి ముగ్గురు గల్లంతు కావడంతో బయట ఉన్న మిగిలిన స్నేహితులు కేకలు పెట్టడంతో స్థానికంగా ఉన్న కొంత మంది వ్యక్తులు సంఘటన స్థలాన్ని చేరుకోని వెంటనే పోలీసులకు,అంబులెన్స్‌లకు సమాచారం తెలపడంతో వెంటనే గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలాన్నికి చేరుకోని స్థానిక మత్స్యకారుల సహాయంతో మృతదేహాలను వెల్లికితీసారు.దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు,కొండమల్లేపల్లి సీఐ రవిందర్,విషయం తెలయడంతో స ంఘటన స్థలాన్నికి చేరుకొని పరిశీలించడంతో పాటు మిగిలిన స్నేహితుల నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగింది,మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించినట్లు గుడిపల్లి ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# శ్రీకాంతాచారి ఆశయసాధనకు బిజెపి కృషిచేస్తుంది

## తెలంగాణ అమరవీరులను మరిచిన కెసిఆర్ ప్రభుత్వం

మోత్కూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త :

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. 3వ విడత ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా పొడిచేడు గ్రామానికి శనివారం విచ్చేసిన సందర్భంగా శ్రీకాంత్‌చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశయాలతో, ఎంతోమంది అమరులతో నిర్మించుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబ పాలనలో అవినీతి, నియంతృత్వ దోరణులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ ్యం పోస్తుందని కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంబిఏ పూర్తిచేసిన గ్రామ విధ్యార్థి శ్రీనివాస్ బండి సంజయ్‌ని కలిసి ఎన్నో ఉన్నతమైన చదువులుచదివిన మా యాదవ కులానికి గొర్రెలు కాసుకోమని చెప్పడం పట్ల మా ఆత్మఘోషిస్తుందని, తెలంగాణలో ఉండే నిరుద్యోగులకు కేసీఆర్ ఇలాంటి కానుక ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. అలాగే తెలంగాణ అమరవీరుల ఆశయాలను ప్రభుత్వం మరచిందని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడి మరణించిన అమరుల కుటుంబాలని న్యాయ ం చేయాలని అన్నారు. అలాగే తెలంగాణలో పేదల బతుకులు మారాలంటే బిజెపితోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటి జివిత రాజశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు పివి.శ్యాంసుందర్ రావు, కడియం రాంచంద్రయ్య, దాసరి మల్లేశం, బయ్యని చంద్రశేఖర్, కొనతం నాగార్జునరెడ్డి, బొట్టు అబ్బయ్య, గంగిడి మనోహర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బయ్యని రాజు, కడియం కళా ్యణ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

బీబీనగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్, బ్రహ్మకుమారీస్ సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యరకమాలను బ్రహ్మకుమారీస్ ఆశ్రమంల మహదేవపురం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పిల్లల దేశభక్తిని పెంపొందించే కార్యరకమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు సునిత దిది, రాజ్‌దిది, క్రాంతి దిది, ఎంపిఓ మజీద్, సూపరిండెంట్ శివకుమార్, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వేణుగోపాల్, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## మునుగోడులో కాంగ్రెస్‌దే విజయం : రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



సభలో ప్రసంగిస్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి..

సంస్థాన్‌నారాయణపురం/చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆజాదికా గౌరవ్ యాత్రలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో, చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రం నుంచి చౌటుప్పల్ వరకు పాదయాత్ర నిర్వహించారు. నారాయణపురం, మహ్మదాబాద్, చిమిర్యాల, గుడిమల్కాపురం, దామెర, తంగడపల్లి మీదుగా చౌటుప్పల్ వరకు సుమారు 11 కిలో మీటర్ల యాత్ర నిర్వహించారు. మునుగోడు ఇంచార్జీ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మల్లు రవి, పాల్వాయి శ్రవంతి, అనిల్‌కుమార్‌రెడ్డి, పల్లె రవికుమార్, చెరుకు సుధాకర్ తదితరులు పాదయత్రలో పాల్గొన్నారు. సాయంత్రం చౌటుప్పల్‌లో సభ నిర్వహించి వారు పాల్గొని ప్రసంగించారు. మునుగోడులో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం మురళీధర్‌రెడ్డి, వంగూరి సత్తయ్య, వాంకుడోతు బుజ్జి, బిక్షపతి నాయక్, రాసమల్ల యాదయ్య, బిచ్చా నాయక్, అక్బర్ తదితరలున్నారు.

## ఆకట్టుకున్న ట్రినిటీ సాంస్కృతి కార్యక్రమాలు

చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం ట్రినిటీ పాఠశాల యాజమాన్యం సౌజన్యంతో స్థానిక పైలాన్ పార్కులో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మనదేశం, గాలి బుడగల ప్రదర్శన పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ వి.మంజుల, చైర్మన్ కృష్ణారావు, పలువురు కౌన్సిలర్లు, ట్రినిటీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్‌దే గెలుపు



సమావేశంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్..

చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్ధిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నల్లబోతు భాస్కర్‌రావులు అన్నారు. స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో మునుగోడు ఉప ఎన్నిక, సిఎం కేసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఎండి.బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, సుల్తాన్ రాజు, తాడూరి శిరీష పరమేష్, నాయకులు వెంకటేశం, కలీల్, కానుగుల వెంకటయ్య, సుర్కంటి రాంరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నర్సింహా, ఊడుగు రమేష్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

## పాలకుర్లకు పూర్తి శిఖరం జాతీయ అవార్డు ప్రధానోత్సవం

వలిగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

భారత సా వతంత్ర్య వజ్రోత్సవ సంబరాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పుడమి సాహితీ వేధిక తెలంగాణ వారు జాతీయ విశిష్ట సేవా పురస్కారం 2022కు గాను వలిగొండకు చెందిన గాయత్రి స్కూల్ డైరెక్టర్, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల వెంకటేశంకు అవార్డు ప్రధానం చేశారు. శనివారం రవీంద్ర భారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాలచారిలు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత వెంకటేశం మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపిక కావడం వల్ల సమాజం సేవలో నా బాధ్యత మరింత పెరిగిందిన్నారు.

## పాడి రైతులకు అవగాహన సదస్సు

వలిగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో శనివారం పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిఎల్‌డిఎ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా మేలు జాతి ఆడ దూడలు జన్మించే విధంగా వీర్య నాలికలను విడదీసిన వీర్యాన్ని ఎదకు వచ్చిన పశువులకు సరి అయిన సమయంలో కృత్రిక గర్భాదారణ చేసి మేలు జాతి ఆడ దూడలకు జన్మించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రూ.675 విలువలగల వీర్యాన్ని రైతుకలు సబ్సీడిపై రూ.250కే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, ఎంపిటిసి ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, పశువైద్య అధికారులు రామ్‌మోహన్‌రెడ్డి, సంధ్య, మల్లికార్జున్, మదార్, పాలసంఘం చైర్మన్ బూదిడ పాపయ్య తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగివుండాలి

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు దైవ చింతనను కలిగివుండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని కురుమర్తిలో నూతనంగా నిర్మించిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, దేవాలయాల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత 8 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందజేస్తుందన్నారు. ఈసారికూడా నిర్వీగ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని భగవంతున్ని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి దేవాలయ అభివృద్ధికి రూ.1లక్ష 116లను ఆలయ కమిటీకి అందజేశారు. కురుమర్తి సర్పంచి గుర్రం సైదులు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, నకిరేకల్ ఎఎంసి వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వడ్డె సైదిరెడ్డి, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, అంతటి శ్రీను, కుందారపు వెంకట్‌రెడ్డి, పొడిచేటి సైదులు, ఉపసర్పంచి మణెమ్మెవెంకన్న, పిట్ట వెంకట్‌రెడ్డి, నర్సింగ యాదయ్య, నూకల పోల్‌రాజు, మల్లెబోయిన పరమేష్ పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో ఫ్రీడమ్ రన్‌ర్యాలీ

నకిరేకల్, ఆగస్టు 13 ప్రభాతవార్త

నకిరేకల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ సందర్భంగా రోజు కో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం పట్టణంలో శాలిగరం సర్కిల్ పోలీస్ స్టేషన్ వారు టౌన్ పోలీస్ స్టేషన్ వారు మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. 200 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించి హై స్కూల్ మైనార్టీ స్కూల్ గురుకుల పాఠశాల నేషనల్ విద్యార్థులు పట్టణ ప్రజలు రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, రూరల్ సిఐ రాఘవరావు, టౌన్ సిఐ వెంకట్, ఎస్ఐలు డి.విజయకుమార్, అనిల్‌రెడ్డి, సతీష్, రంగారెడ్డి శంకర్, గోపాలకృష్ణ, టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



డిండి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కందుకూరులో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం కందుకూరుకు చెందిన దుబ్బ వెంకటయ్య(35) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే అతనికి సంబంధించిన వ్యవసాయం పొలంనకు సంబంధించి గెట్టు విషయంలో వివాదం నెలకొంది. అయితే పెద్ద మనుషులు వెంకటయ్యను ఆయనకు పొలంనకు సంబంధించి సర్వే చేయించుకోమని చెప్పారు. దీంతో అతను అక్కడినుంచి వెళ్లి శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు ఇంటికి వచ్చి వాంతులు చేసుకోవడంతో వెంటనే గమనించిన కుటుంబసభ్యులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్ వెల్లడించినట్లు చెప్పారు. ఈమేరకు మృతుని తల్లి కలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## విఆర్ఎల దీక్షలకు బిజెపి సంఘీభావం



విఆర్ఎల దీక్షల్లో పాల్గొన్న ఎటి కృష్ణ

డిండి, ఆగస్టు 13 ప్రభాతవార్త

డిండి మండలకేంద్రంలో విఆర్ఎలు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నారు. ఈసందర్భంగా దీక్షలకు డిండి ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విఆర్ఎల దీక్షలకు తమ పార్టీ పూర్తి మద్దతను ప్రకటిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎ.టి.కృష్ణ, ఎలకుర్తి జైపాల్, గాయాల రాఘువ, అమృత్, శివ, అంజి, అనిల్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that Sri. DHARAVATH RAJESH S/o. Sri. DHARAVATH MAN JI, aged bout 30 years, Occ: Agriculture, R/o. House No. 6-45, Govinduthanda, Mariyala Village, Bommal Ramaram Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State., has approached the Nagaram Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim withina seven days, failing which the loan amount shall be sanctioned to Sri. DHARAVATH RAJESH and no claim or no objection of any kind thereafter will be entertained. SCHEDULE OF THE PROPERTY All that the Open Land in Survey No. 1428/E 1/ 2, admeasuring an area of 121 Sq. yds., or equivalent to 100.32 Sq. mts., Situated at Mariyala Revenue Village, Under Govinduthanda Grampanchayath, Bommal Ramaram Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State and bounded by NORTH Land of Dheeravath Mangthya, SOUTH : Land of Daravath Hari Dasu, EAST: 15' Wide Road, WEST: Land of Indravath Badru.

**P.SRINIVASA RAO**
**Advocale**
**Flat No. A-14, Ground Floor,**
**Srinivasa Heights Apts, Uppal,**
**Hyderabad-39.Cell: 9346666438**

**PUBLIC NOTICE**

The General public hereby informed that Sri. VEMULA NARESH S/o. Sri. VEMULA SWAMY, aged bout 26 years, Occ: Pvt. Employee, R/o. House No. 3-57, Sunkishala Village, Valigonda Mandal, Yadadri Bhuvanagiri District, Telangana State., has approached the Nagaram Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. VEMU LA NARESH and no claim or no objection of any kind thereafter will be entertained. SCHEDULE OF THE PROPERTY All that the piece and parcel of the Dilapidated House Bearing No. 3-57 (Assessment No. 328) (Now in the Shape of Open Place), admeasuring 255 Sq. yds., or equivalent to 213.18 Sq. mts., Situated at Sunkishala Village and Grampanchayath, Valigonda Mandal, Yadadri Bhuvanagiri District, Regn. Sub-Dist: Ramannapet, Regn. Dist: Nalgonda, M.P.P. Valigonda, Z.P.P. Yadadri Bhuvanagiri, Telangana State and bounded by NORTH : Open Place of Vemula Swamy, SOUTH: C.C. Road, EAST: C.C. Road, WEST: House of Vemula Yadaiah.

**P.SRINIVASA RAO**
**Advocale**
**Flat No. A-14, Ground Floor,**
**Srinivasa Heights Apts, Uppal,**
**Hyderabad-39.Cell: 9346666438**

## మృతురాలి కుటుంబానికి అన్నదానం

**మాడ్గులపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన షేక్ ఖాసీంబీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. శనివారం మృతురాలి అంత్యక్రియలు నిర వ్వహించగా ఖాసీంబీ అంత్యక్రియలకు హాజరైన బంధువులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువ నేత నల్లమోతు సిదార్థ సహాకారంతో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150మందికి భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి, స్థానిక ఎంపిటిసి కత్తి కనకరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు యాకుబ్, షేక్ ఇమాం ఆలీ, సర్దార్, యూసుఫ్, ఖాలీల్, మహిబూబ్, జాని, రసూల్ రహీం, ఉస్మాన్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మాడ్గులపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన షేక్ ఖాసీంబీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. శనివారం సర్పంచ్ మంగ యాదయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతురాలి కుమారుడు షేక్ జానిమియాకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మణెమ్మశ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గమిని నింరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మండల నాగరాజు, శ్రీనివాస్, బొప్పని లక్ష్మయ్య, మీసాల నాగేందర్, వల్లపుదాసు దేవయ్య, రాచూరి యాదగిరి, షేక్ ఖలీల్ పాషా, ఉస్మాన్, లతీఫ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర ఔనత్యాన్ని చాటాలి

**వేములపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

భారత దేశ స్వాతంత్ర ఔన్యాన్ని ప్రపంచ దేశాలు గుర్తించేలా నేటి యువత జాతీయ సమైక్య స్ఫూర్తితో ముందుకు సాగాలని మాడ్గులపల్లి తహశీల్దార్ వెంకటేశం, ఎంపిడిఓ అజ్మీరా దేవికలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్రీడం ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలంగా సాధించుకున్న స్వతంత్ర భారతానికి విఘాతం కలగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారత పౌరునిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్‌రెడ్డి, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అరుణకుమారి, మంగళ, ఇంతియాజ్ అహమ మ్మద్, ఏఎస్ఐ నర్సింహరావు, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, గాలి సైదులు, అనురాధ సరస్వతి, ఎల్‌టి శ్రీను, నాయకులు మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, చెరుకుపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**చందంపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

చందంపేట స్వాతంత్ర్య సంబరాల్లో భాగంగా చందంపేట మండలం పోలీస్‌శాఖ వారి ఆధ్వర య్యంలో బైక్ ర్యాలీ నిర వ్వహించారు. బైక్స్‌కి జాతీయ జెండాలను కట్టి ర్యాలీలో డిండి సిఐ పరుశరాం చందంపేట ఎస్ఐ యాదయ్యతో పాటు పోలీస్ సిబ్బంది, మండల యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. హర్ ఘర్ తిరంగా నినాదంతో పెద్ద ఎత్తున ర్యాలీ సుమారు 4కి.మీ వరకు కొనసాగింది. పోలీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో యువకులు పెద్దఎత్తున దేశభక్తిని చాటేలా నినాదాలు చేశారు. కాగా ఈ ఆగస్టు 15 తో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏండ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున సా వ్వతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ సంబరాలను నిర్వహిస్తున్నాయి. సిఐ పరుశరాం పేరొ ్కన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునుగోడు రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

సింగారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పిట్టల రాములు కుతూరు వివాహం నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందించిన ఈ సహాయాన్ని వారి కుటుంబానికి సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్ చేతుల మీదుగా శనివారం అందించారు. వీరితో పాటు టిఆర్ఎస్ సింగారం గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా సుఖేందర్ తనవంతు సాయంగా మరో రూ.3వేలు అందించారు. అలాగే గ్రామానికి చెందిన సోమగోని రామస్వామి మరో రూ.1000లు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పునూతల శ్రీశైలం యాదవ్, కోరే రామచంద్రులు, జినుకుంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ పోలీస్‌ల బైక్ ర్యాలీ

**నాగార్జునసాగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నందికొండ ముని స్సపాలిటీ పరిధిలోని విజయపురి టౌన్ పోలీసులు శనివారం ఆజాదికా అమృత ఉత్సవ్‌లో భాగంగా ద్విచక్ర వాహనాలకు జాతీయజెండా కట్టుకుని బుద్ధవనం నుండి విజయ్ విహార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్ఐ రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 21, 22 తేదీలలో హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మ జాతర

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 13 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈ నెల 21 ఆదివారం, 22న సోమవారం తేదీలలో జరపాలని శనివారం ముత్యాలమ్మ జాతర కమిటి నిర్ణయించింది. ఈనెల 18 గురువారం పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్య క్రమం ద్వారా జాతర ప్రారంభమై 21న ఆదివారం పెద్ద ముత్యాలమ్మ తల్లికి, 22న సోమవారం చిన్న ముత్యాలమ్మ తల్లికి.. 25న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పట్టణ ప్రజలందరు ముత్యాలమ్మ జాతర ఉత్సవాలను విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ము త్యాలమ్మ జాతర ఉత్సవ కమిటి సభ్యులు, కులపెద్దలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారానే సత్వర న్యాయం

**హుజూర్‌నగర్ ఆగష్ట్ 13 ప్రభాతవార్త**

కక్షిదారులు తమ కేసులను తామే పరిష్కరించుకోవడాన్ని లోక్ అదాలత్ అంటారని సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ఎన్.మూర్తి అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన లోక్ అదాలత్‌లో ఆయన కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం చేకూరుతుందన్నారు. లోక్ అదాలత్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పారా లీగల్ వాలంటీర్స్ పల్లెలలో పర్యటిస్తున్నారని తెలిపారు. అదే విధంగా జూనియర్ సివిల్ జడ్జి సంకేత్ మిత్ర మాట్లాడుతూ వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండటం,భారత్ వజ్రోత్సవాలు జరుగుతుండటం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఉండటం, కొద్దికాలంలోనే మళ్లీ లోక్ అదాలత్ నిర్వహించడం వలన రాజీ అయ్యే కేసుల సంఖ్య తగ్గే విధంగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు.

## మిన్నంటిన వజ్రోత్సవ సంబరాలు

**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 13 ప్రభాతవార్త**



స్వాతంత్ర్య భారత వ జ్రోత్సవ ఉత్సవాలలో భాగంగా శనివారం నేరేడుచర్లలో మున్సిపల్, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు మిన్నంటాయి. మున్సిపాల్టీపరిధిలోని బిసి సంక్షేమ గురుకుల పాఠశాల నుండి విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్‌శాఖ, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు 60 మీటర్ల జాతీయజెండాలు చేతబూని బ్యాండ్‌మేళంతో స్వాతంత్ర్య ఉద్యమ పాటలతో, స్వాతంత్ర్య ఉద్యమ నినాదాలతో పట్టణ ప్రధాన వీధులలో ఫ్రీడం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పట్టణంలోని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో వజ్రోత్సవ హైడ్రోజన్ బెలూన్‌ను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర య్య ఉద్యమం గురించి, విద్యార్థి నాయకులగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర మ్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నవీన్‌కుమార్, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, నాగయ్య, బచ్చల కూరి ప్రకాశ్, సయ్యద్‌బాషా, తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, అలక సరిత, నూకల సుగుణ, కుంకు సులోచన, లలిత, మారె ్కట్ కమిటి చైర్మన్ ఇంజమూరి యశోదరాములు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రంమార ్కండేయ, ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, వార్డెన్ సైదులు, మాజీ సర ్పంచ్‌లు కొణతం సత ్యనారాయరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, టిఆర్ఎస్‌పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు నాగండ్లశ్రీధర్, గంట సైదులు, కొమ్రరాజు నరేష్, శ్రీకాంత్, కొమ్రరాజు వెంకట్, రూపాని ఉదయ్, విదా ్యర్థులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### వైభవంగా చెన్నకేశవస్వామి ఆలయ భూమిపూజ

**మేళ్ళచెరువు ఆగష్ట్ 13 ప్రభాతవార్త**



మండలంలోని కందిబండ గ్రామంలోగల చెన్నకేశవస్వామి ఆలయంలో నూతన నిర్మాణ పనులకు శ్రావణ శనివారంశాస్త్రోక్తంగా వైభవంగా భూమిపూజలు, అభిషేకములు, విశేష అర్చనలు, పలు కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గోపిరెడ్డి, సర్పంచ్ అబ్రహాం, ఎంపిటిసి పుష్ప కృష్ణారెడ్డితోపాటు ఆలయ అర్చకులు, వేదపండితులు, ప్ర జాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా ఆటల పోటీలు

**మేళ్ళచెరువు ఆగష్ట్ 13 ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర్య దినోత్సవ వ జ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలోగల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ఆటల పోటీలు ఉత్సా హభరితంగా సాగాయి. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పుర వీధులలో ప్రతి ఒక్కరు జాతీయజెండాను చేతబూని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా రా ్యలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ కమతం సత్యనారాయణ, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంఈవో భూక్యా సైదానాయక్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఎస్ఐ సురేష్‌యాదవ్‌తోపాటు అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాదా సీదాగా మండల సర్వసభ్య సమావేశం

**తిరుమలగిరి ఆగష్ట్ 13 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి నెమరుగొమలు స్నేహలత అధ్యక్షతన శనివారంసాదా సీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన సమస్యలను అధికారులు తీసుకొని వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. భారత స్వతంత్ర్య 75వ వజ్రోత్సవ కార ్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, యువజనాయకులు, ప్రజలు పాల్గొనాలని ఆమె అన్నారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సభకు విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి దూపటి అంజలి, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపిడివో ఉమేష్‌చారి, ఎంపివో మారయ్య, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర ్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను మరువ వద్దు

**తిరుమలగిరి ఆగష్ట్ 13 ప్రభాతవార్త**

దేశ సాతంత్ర్యం కోసం పోరాడిన అమరుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని మున్సిపాలీ ్ట చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు. శనివారం మున్సిపాల్టీకేంద్రంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కార్యక్రమాలలోభాగంగా మున్సిపాలీ ్ట కార్యాలయంనుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలోఏరా ్పటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ దేశంకోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి స్వతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, వారుపోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన వారి త్యాగాలు మరువరాదన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరుల త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిపి స్నేహలత, జడ్‌పిటిసి అంజలి, పిసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు తిరుమలి యాదగిరి, కొమ్మినేని సతీష్‌కుమార్, కందుకూరి లక్ష్మయ్య, భాస్కర్, మున్సిపాల్టీ కౌన్సిలర్లు, వివిధ మండలాల అద్యక్ష, కార్యదర్శులు, ఎంపిపి, జడ్‌పిటిసిలు, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులన్నారు.

### తొండలో నూతన గ్రామపంచాయితీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి ఆగష్ట్ 13 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీ పరిధిలో నూతన గ్రామపంచాయితీ భవనాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయతీకి రూ.35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించడం జరిగింద ని, మండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో నిధులు సమకూర్చుకొని విడతలవారీగా నిర్మాణాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ నెమరుగొముల శాతవాహనరావు, ఎంపిపి స్నేహలత, వార్డు సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబరాల ర్యాలీ

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 13 ప్రభాతవార్త

స్వాతం త్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న వజ్రోత్సవ సంబరాలలో భాగంగా శనివారం రెవిన్యూ, మున్సిపల్, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరాచౌరస్తా నుండి మహాత్మాగాంధీ సెంటర్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయజెండాను చేతపట్టుకొని భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీ చేశారు. భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఆర్‌డివో వెంకారెడ్డి, సిఐ రామలింగారెడ్డి, తహసిల్దార్ జయశ్రీ, ఎస్‌ఐ వెంకటరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కురిసిందా.. పాఠశాలకు సెలవే

- స్లాబ్ పై పెచ్చులు ఊడిన పాఠశాల భవనం
- పాలకులకు పట్టని పాఠశాల అభివృద్ధి

చింతపల్లి ఆగష్టు 13 ప్రభాతవార్త



వర్షం కురిసిందా పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిందే...భవనం పై పెచ్చులు ఊడి విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నా అటు ప్రజాప్రతినిధులకు, ఇటు అధికారులకు పాఠశాల అభివృద్ధిపై పట్టించుకోకపోవడంతో పిల్లలను తల్లిదండ్రులు పికె.మల్లేపల్లిలోని ప్రాథమిక పాఠశాలకు పంపించాలంటే తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకువచ్చి పసివాళ్ల ప్రాణాలు హరిస్తాయోనని తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. చింతపల్లి మండలపరిధిలోని పికె.మల్లేపల్లి గ్రామంలో గత 35 సంవత్సరాలక్రితం నిర్మాణం చేపట్టిన పాఠశాల భవనలో 60 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పురాతన భవనం కావడం తో స్లాబ్ పైనుండి పొటుకు పెడుతూ బిల్డింగ్‌నుండి నీళ్లు జారుతుండటంతోపాటు భవనం పూర్తిగా తడిగా మారుతుంది. 1 నుండి 5 తరగతులు ఉన్న పాఠశాల భవనం ప్రమాదానికి హెచ్చరికగా మారింది. వాన వచ్చిందంటే ఆ రోజు పాఠశాల బంద్ చేయాల్సిందే. 5 తరగతులకు రెండు గదులు మాత్రమే నూతన భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. మిగతా తరగతులు నిర్వహించాలంటే ఇటు విద్యార్థులు, పంతుళ్లు తీవ్ర అవస్థకు గురికావలసిన దుస్తితి నెలకొంది. ఈ విషయమై పలుమార్లు గ్రామప్రజలు స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులకు, ఎస్‌ఎంసి చైర్మన్ మహేందర్‌గౌడ్‌కు విన్నవించినప్పటికీ ఆ సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు బడిబాట కార్యక్రమం, మన ఊరు- మన బడి ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వ చేపడుతున్నప్పటికీ ఇక్కడ పాఠశాల అభివృద్ధికి నోచుకోకపోవడంపాటు అదనపు తరగతి గదులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే చొరవ తీసుకొని పై పెచ్చులు ఊడుతూ ప్రమాద హెచ్చరికగా మారిన భవనాన్ని డిస్మెంటల్ నూతన అదనపు తరగతి గదులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని గ్రామప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్‌ఎంసి చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన కిషన్‌నాయక్

చింతపల్లి ఆగష్టు 13 ప్రభాతవార్త

నేడు హైద్రాబాద్‌లోని దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పార పురుషోత్తం కుమారుడి వివాహం కెబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో పాల పవన్‌కుమార్ వివాహ వేడుకలకు అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, క్రమశిక్షణ కమిటి చైర్మన్ నేనావత్ ప్రవళిక, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ జగన్‌లాల్, కేతావత్ బీల్యానాయక్ తదితరులు నూతన వధూవరులను శనివారం ఆశీర్వదించారు. వీరివెంట మోతీలాల్‌నాయక్, ఆమటి శివ, బాలు త దితరులు వీరి వెంట ఉన్నారు.

## ఘనంగా భారత వజ్రోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త

మండలంలోని లకవరం గ్రామంలో సర్పంచ్ సౌజన్య నరేష్ అధ్యక్షతన 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జాతీయ జెండాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, పార్టీ నాయకులు చావా వీరభద్రంలుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కాశమ్మ సర్వయ్య, ఎంపివో షేక్ మౌలానా, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, మట్టయ్య, వార్డుమెంబర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు దుగ్గి నర్సింహారావు, పిఏసిఎస్ డైరెక్టర్ బాబూరావు, అంగన్‌వాడీ టీచర్, ఆశవర్కర్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదీకా గౌరవ పాదయాత్రను విజయవంతం చేయండి

చింతపల్లి ఆగష్టు 13 ప్రభాతవార్త

ఏఐసిసి పిలుపు మేరకు ఆదివారం 14న ఉదయం 10 గంటలకు ఆజాదీకా గౌరవ పాదయాత్ర అంగడిపేట ఎక్స్‌రోడ్డు నుండి ప్రారంభించబడుతుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆజాదీకా గౌరవ పాదయాత్రకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, వైస్ ఎంపిపి యాచారపు యాదగిరిగౌడ్, చైర్మన్లు, సింగిల్ విందో డైరెక్టర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు అదిక సంఖ్యలో హాజరై అంగడిపేట ఎక్స్‌రోడ్డు నుండి కొండమల్లేపల్లి వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి,వెంకట నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి, జగదీష్, జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌యాదవ్, శేఖర్‌గౌడ్, పొగాకు శ్రీశైలం, కాయితి జితేందర్‌రెడ్డి, కాసారపు శ్రీనివాస్, ఎలిమినేటి నర్సింహ, యాదగిరి, కొండల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు అవసరం

చింతలపాలెం ఆగష్టు 13 ప్రభాతవార్త

మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు అవసరమని మండల ప్రత్యేక అధికారి నాగేందర్ అన్నారు. శనివారం 75వ స్వాతంత్ర్య వారోత్సవాలలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల వలన గ్రామాలలోని యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు దోహదపడతాయన్నారు. దేహధారుద్యం, మానసిక ప్రశాంతత వంటివి సమకూరతాయన్నారు. అంతకు ముందు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపురం గ్రామంలో ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆయేషా, పద్మావతి, ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి,ఎంపిడివో గ్యా మానాయక్, ఎస్‌ఐ కృష్ణారెడ్డి, ఎంఈవో సైదానాయక్, వైస్‌ఎంపిపి పొల్నేడి శ్రీ నివాసరావు, ఆయాగ్రామాల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మెఠంపల్లి ఆగష్టు 13 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో వజ్రోత్సవాల ర్యాలీ, ఆటల పోటీలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

యాదగిరిగుట్ట, ఆగస్టు 13, ప్రభాతవార్త:

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఫ్రీడం ర్యాలీని శనివారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం నుండి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మనకు స్వతంత్రం వచ్చి 75 సం.రాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు, దీనిలో ప్రతి ఒక్కరూ బాగస్వాములై కార్యక్రమాలను వియజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో మున్సిపల్ సిబ్బంది, పోలీస్, ఉద్యోగస్తులు, విధ్యార్థులు, ప్రజలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. తదుపరి అడిషనల్ కలెక్టర్ స్థానికంగా నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించి క్రీడలలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ సుధ హేమేంధర్ గౌడ్, వైస్ ఛైర్మన్ కాటం రాజు, మున్సిపల్ కమీషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేష్

రాజపేట ,ఆగస్టు 13, ప్రభాతవార్త:

జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా యాదాద్రి బువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంకు చెందిన కటకం వెంకటేశం నియమితులయ్యారు శనివారం రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కటకం వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుచూ పదవికి పూర్తి న్యాయం చేస్తానని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. సందర్భంగా అధ్యక్షులు వీర మోహన్ నియామకానికి కృషి చేసిన ఇతర పెద్దలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండలం జర్నలిస్టుల ఫోరం గౌరవ అధ్యక్షులు వెంట రమేష్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు ఇతరులు అభినందనలు తెలిపారు.

## రాజపేటలో భారత స్వాతంత్ర వజ్రోత్సవ ర్యాలీలు

రాజపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాల్లో భాగంగా శనివారం రాజపేటలో జాతీయ జెండాలతో పలువురు ర్యాలీ నిర్వహించారు. శ్రీ సరస్వతీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్, అధ్యాపకులు నగేష్, కృష్ణ రాజు, పాండు శ్రీను, అనిల్, పున్ రాజ్, రవి, కర్ణాకర్, ప్రశాంత్, రాజు, లావణ్య, శ్రవణ్ లు పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ఎన్సిసి విద్యార్థులు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఏఎస్‌ఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బందిలు కూడా ర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా హనుమంతు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

కోలాహలం, కరతాళధ్వనుల మధ్య కార్యక్రమం

భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

దేవరకొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త:

దేవరకొండకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దేవరకొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా జరిగాయి. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ఆత్మీయులు వందలాదిమంది తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంతోషిమాత కాలనీలో అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 48 కేజీల కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సాయి అనే నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థికి రూ. 10000 ఆర్థిక సహాయం అందజేశారు. అభిమానులు భారీ ఎత్తున సోషల్ మీడియా మరియు ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు చిత్రం శ్రీవాణి, ప్రదీప్, రైస్, జయ ప్రకాష్, వీరమోని అంజి గౌడ్, శ్రీశైలం యాదవ్, దేవయ్య, రాఘవాచారి, చిత్రం ఏసోబు, పొట్ట బుచ్చయ్య, వెంకటయ్య, ప్రసాద్, క్రిస్టోఫర్, పీటర్, దానయ్య, నరసింహ, చంద్రన్న పౌండేషన్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత

ఆలేరు టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో 12వ వార్డుకు చెందిన జూకంటి సిద్దులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య తన బృందంతో శనివారం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు యంఏ. ఎజాస్, మాజీ ఎంపీటీసీ ఎండీ జైనుద్దీన్, ఆలేరు మండల వర్కింగ్ ప్రసిడెంట్ సిరిగిరి సాగర్, కుళ్ళ నర్సింహులు, కర్రె అజయ్,జూకంటి సంపత్, మల్లెల శ్రీకాంత్,దడిగే అనిల్, అంగిడి ఆంజనేయులు, చిన్నం రాజు,ఐలి భార్గవ్, జల్లి నాగరాజ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవం వేడుకలు

ఆలేరు టౌన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రం లో 75 వ స్వతంత్ర దినోత్సవం వజ్రోత్సవాలలో వేడుకలు పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ, ఆన్ సీసీ అధ్యర్యంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య శనివారం మూడు రంగుల బెలూన్‌తో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుండి దుర్గ మతా దేవాలయం వరకు వడు రంగుల బెలూన్‌తో పైకి వదిలి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆలేరు క్రీడా ప్రాణంగంలో ఆటల పోటీల్లో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, స్థానిక ఎస్ఐ ఇద్రిస్ అలీ, వెంకట శ్రీను, ఏఎస్ఐ మోహన్, కానిస్టేబుల్‌లు వెంకటేశం, కిరణ్, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ ఏ ఈ బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మునుగోడు, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఈ నెల 18వ తేదీన చౌటుప్పల్‌లో జరిగె శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ధర్మ బిక్షం విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా వాల్ పోస్టర్ మునుగోడు చౌరస్తాలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్, ఎంపీటీసీ బొడ్డు నాగరాజు గౌడ్, యువజన నా యకులు పానుగంటి విజయ్ గౌడ్, కార్యక్రమ ప్రతినిధులు కూరేళ్ల రాజు గౌడ్, మట్ట ధనుంజయ గౌడ్, నల్లమాసు రాజయ్య గౌడ్, ఉష్కాగుల నాగరాజు గౌడ్, బొడిగే అంజయ్య గౌడ్, బద్దం రవీందర్ గౌడ్, స్థానిక గౌడ సోదరులు పాల్గొన్నారు.

# అమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

మునుగోడు, ఆగస్టు 13,ప్రభాతవార్త:

మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐఎస్ఓ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చే యాలని ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈనెల 18న నిర్వహించే ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందనంగా మండల కేంద్రంలో కనీస విద్యా వనరులు లేకపోవడంతో మండలంలోనీ ఉన్న విద్యార్థులుపై చదువుల కోసం వెళ్లాలంటే జిల్లా పట్టణ కేంద్రంలోకి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి దాపరించింది ప్రతి సంవత్సరం మండలంలో ఆయా గ్రామ నుంచి వేలమందిపైగా విద్యార్థులు ఇంటర్ డిగ్రీ చదువుకున్నందుకు మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో జిల్లా కేంద్రాలు కార్పొరేట్ కళాశాలు వేల వేల ఫీజులు చెల్లించి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెక్కాడితే తప్ప డొక్కా నిండని నిరుపేద కుటుంబాలు జిల్లా పట్టణ కేంద్రంలోకి మంచి ఫలితాలు వస్తే తప్ప చదువుకునేందుకు కళాశాలలో సీటు లేక మధ్యంతరంగా చదువుకు దూరమవుతున్నారు. అతి చిన్న వయసులో బాలవిహాలకు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆమర నిరాహార దీక్షను విజయవంతం చేయాలనీ కోరుతున్నాం. మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఈ ఉప ఎన్నిక ద్వారా అయినా మునుగోడులో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు కావాలని ఆయన కోరారు. ఆమరణ నిరాహార దీక్షకు మునుగోడు ప్రజలు విద్యార్థులు రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘం నాయకులు కుల సంఘం నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపి మునుగోడులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీరామ్ యాసరాణి, సత్యనారాయణ, హరీష్, పరమేష్, నవీన్, నవీన్, నరేష్, లింగయ్య, తీగల రమేష్, జస్వంత్ త దితరులు పాల్గొన్నారు.

# వంకమామిడి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో కంఠమహేశ్వర స్వామికి బోనాల పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. భక్తులు సాం ప్రదాయంగా బోనాలు ఎత్తుకుని ర్యాలీగా నిర్వహించి స్వామివారికి బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, గ్రామ సర్పంచ్ బోడిగే శంకరయ్య, మాజీ ఎంపిటిసి సూర్వి సత్యనారాయణ గౌడ్, వార్డు సభ్యులు సుర్వి చంద్రకళ, ఈ రమల్ల లక్ష్మి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగె మల్లయ్య గౌడ్, నాయకులు మునుకుంట్ల రామచంద్రం, ఈ రమల్ల రాములు, యాదగిరి, పరమేశ్ ,కిషన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

దేవరకొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త:

75వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాలలో భాగంగా దేవరకొండ పోలీస్ శాఖ, పురపాలక సంఘం, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు కన్నుల పండుగగా నిర్వహించారు. పురపాలక సంగం కా ర్యాలయం నుండి బస్టాండ్ వద్దకు ర్యాలీగా బయలుదేరి భరతమాతకు జేజేలు పలుకుతూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. స్థానిక కోర్టు నుండి 200 మందితో మీనాక్షి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎస్పి నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నాలుగు రోజుల నుండి దిగ్విజయంగా యువకులు ,విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, మునిసిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, హనుమంతు వెంకటేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, చిత్రం ప్రదీప్, సైదులు, తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్, రెవెన్యూ శాఖ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, ఎస్వీఆర్ స్కూల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి ఘన స్వాగతం

సూర్యాపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:



ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా సూర్యాపే జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోకి అడుగుపెడుతున్న బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కలిసి శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వేలంగి రాజు. ఈ సందర్భంగా పాదయాత్రలో నడుచుకుంటూ కోదాడ నియోజకవర్గ పలు అంశాలపై చర్చించారు. ఈ కా ర్యక్రమంలో ఒర్సు వేలంగి రాజు మాట్లాడుతూ బండి సంజయ్ యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. కోదాడ పలు సమస్యలను బండి సంజయ్ వద్ద ప్రస్తావించి కోదాడలో కూడా ప్రజాసంగ్రామ యాత్రను చేపట్టాలని ఈ సందర్భంగా ఒర్సు వేలంగి రాజు, బండి సంజయ్‌ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షులు భద్రం, రాజు కృష్ణ ప్రసాద్, చిలుకూరు మండల అధ్యక్షులు మోదుగ శ్రీనివాస్ రెడ్డి, నడిగూడెం మండల కార్యదర్శి లతీఫ్ మ రియు పరబ్రహ్మాచారి , మోదుగు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న వ్యక్తికి సహాయంకు ముందుకు వచ్చిన పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని 43వ వార్డుకు చెందిన పెంద్ర వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శాస్త్ర చికిత్స చేసుకోగా స్థానిక కౌన్సిలర్ నామ అరుణప్రవీణ్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డులో పెంద్ర వెంకన్న నివాసంలో ఆర్థిక సాయం అందజేసి అనంతరం రమేష్ రెడ్డి మాట్లాడుతూ తోటివారిపట్ల ప్రతి ఒక్కరికి సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని ప్రకటనలు చేసుకుంటున్నారని తప్ప క్షేత్రస్థాయిలో అది పేదలకు అందడం లేదని దీని వల్ల వైద్యం భారంగా మారిందని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో వైద్య ఖర్చులకోసం నిరుపేదలు అవస్థలు పడే పరిస్థితి నెలకొంది అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకంతో అనేకమంది నిరుపేదలు లక్షల అయ్యే ఖర్చును సైతం పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అనంతరం పెంద్ర వెంకన్న కుటుంబ సభ్యులను ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు మరి ఏదైనా సహాయం కావాలన్నా తన వంతు సహాయానికి ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నామ ప్రవీణ్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయతా భావాన్ని పెంపొందించేందుకే ఫ్రీడం ర్యాలీ

పెన్ పహాడ్, ఆగస్ట్ 13, ప్రభాతవార్త:

ప్రజల్లో జాతీయతా భావాన్ని పెంపొందించెందుకే ఫ్రీడం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ నేమ్మాది బిక్షం అన్నారు. శనివారం పెన్ పహాడ్ గ్రామంలో పోలీసులు ఆధ్వర్యంలో చేపట్టిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ గ్రామ స్థాయి ఫ్రీడం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు, స్వాతంత్ర్య సమభావాన్ని అందించేందుకు నాటి అమర వీరుల త్యాగాలను యువత పుణికి పుచ్చుకోవాలని తెలిపారు. ఈ ఫ్రీడం ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన కూడలి వరకు నిర్వహించారు ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ 75 వ భారత స్వాతంత్ర వజ్రోత్సవం వారోత్సవాల్లో భాగంగా ఈనెల 16న అన్ని గ్రామాల్లో సామూహిక గీతాలాపన చెయ్యాలని, 16,17,18 న ఫ్రీడమ్ కప్‌లో భాగంగా క్రీడా ఆశక్తి కలిగిన క్రీడాకారులకు మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకి రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దింగరి యుగేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, ఎంపీవో నరేశ్, ఏ పీ ఓ రవి, ఎంఈఓ రవి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, విశ్రాంత ఉపాధ్యాయులు రంగినేని లక్ష్మీ కాంతారావు, వివిధ పార్టీల నాయకులు, వగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, ఉపేందర్ , ఆయా గ్రామాల యువకులు, వివిధ సంఘాల నాయకులువిద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేల మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషదాయకం: ఎంపీపీ మర్ల స్వర్ణలత

ఆత్మకూర్ (ఎస్), ఆగస్టు 13, ప్రబాతవార్త:

స్వాతంత్ర్య వత్రోత్సవాల సందర్బంగా చేపట్టిన ద్విసప్తాహం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల స్థాయి క్రీడా పోటీలు ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనైనది. ఈ మండల స్థాయి క్రీడా పోటీలను మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి మరల స్వర్ణలత గారు ప్రారంభిచి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో కబడ్డీ యందు తుమ్మల పెనుపహాడ్ ప్రథమ స్థానం ఏపూర్ ద్వితీయ స్థానంలో గెలుపొందారు, మరియు వాలీబాల్ యందు ఏపూరు ప్రథమ స్థానం తుమ్మల పెంపహాడ్ ద్వి తీయ స్థానంలో గెలుపొందారు, గెలిచిన వారికి ఎంపీడీవో మల్సూర్ నాయక్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, ఎంఈఓ దారాసింగ్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ యాదవేందర్ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు లింగయ్య, లెనిన్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది పీటర్, సురేష్, రాము, అశోక్ గ్రామస్తులు, మం డలంలోని ఇతర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మంత్రులు, ఎమ్మెల్యే

నాగారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:



నాగారం మండలం పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ తండ్రి సోమ బిక్షమయ్య బిక్షమయ్య దశదినకర్మకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీఎంసీఎస్ చైర్మన్ వట్టే జానయ్య, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రజాక్, ఒంటెద్దు నరసింహారెడ్డి, కందాల దామోదర్ రెడ్డి, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని, ఎంపీపీ కూరం మణి వెంకన్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య అన్ని మండలాల ఎంపీపీలు జ డ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల వ్యాప్తంగా స్వాతంత్ర వజ్రోత్సవాల వేడుకలు

తుంగతుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా జరుగుతున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని వెంపటి, వెలుగు పల్లి, గొట్టిపర్తి, తదితర గ్రా మాలలో తుంగతుర్తి పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్రీడమ్ రన్ ఉత్సాహంగా సాగింది. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఎస్ఐ డానియల్ కుమార్ జెండా ఊపి ఫ్రీడం రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా పరిషత్ బాలుర ప్రధానోపాధ్యాయులు యాకయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు చెరుకు ప రమేష్, వెంపటి గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, వెలుగుపల్లి సర్పంచ్ మామిడి వెంకన్న, , ఏ ఎస్సై మహమ్మద్ ఖాజా, హెడ్ కానిస్టేబులులు గోపి నాయక్, సుధాకర్, పోలీస్ సిబ్బంది సైదులు, వెంకన్న, నరేందర్, లింగరాజు తదితరులు పా ల్గొన్నారు.

# అభివృద్ధి అయితదంటే వెంటనే రాజీనామా చేస్తా

కోమటిరెడ్డి సంచలన ప్రకటన

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



తను రాజీనమా చేస్తే భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు అభివృద్ధి అయితాయంటే ఎంపి పదవికి రాజీనామా చేస్తానని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో వివాహ వేడుకకు హాజరై విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పడం కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామమని అన్నారు. అద్దంకి దయాకర్ చిన్నపిల్లవాడని, అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు అదిష్టానం చూసుకుంటుంది అన్నారు. రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికలు సెమీఫైనల్‌గా మారాయని అన్నారు. తనను సంప్రదించకుండానే కాంగ్రెస్ పెద్దలు కమిటీలు వేశారని, కమిటీ వేసినవారే అంతాచూసుకుంటారని అన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అక్కడక్కడ ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఫామ్‌హౌజ్, ప్రగతిభవన్ నుండి బయటకు వస్తాడని ఎద్దేవా చేశారు. ఎక్కడ ఉప ఎన్నిక ఉంటే ఆ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి వరాలు కురిపిస్తాడని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ డబుల్ బెడ్‌రూంలు ఇళ్ళు పూర్తిగా నిర్మాణం కాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో అప్పులు పేరుకుపోయాయని, రాష్ట్రంలో నిరుద్యోగులపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని అన్నారు. రాష్ట్రంలో కొత్త ఫెన్షన్లు ఇస్తామని అంటున్నారని ఇంట్లో ఎంతమంది అర్హులు ఉన్నా వారందిరికి ఇ వ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ్మా, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం అ ధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, పుట్ట గిరిష్ కుమార్, ప్రవీన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎంపిపి

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

యువకులు చదువుతోపాటు క్రీడాపోటీల్లో రాణించాలని ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఫ్రీడంకప్ టౌర్నమెంట్ పోటీలను ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరి బీరుమల్లయ్యలు క లిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్ళపల్లి కల్పన శ్రీనివాస్‌చారి, ఎంపిటిసి కంచి వనిత మల్లయ్య, రాంపల్లి క్రిష్ణగౌడ్, ఎంపిడివో నరేందర్‌రడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ర్యాలీ

నడిగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, గురుకుల పాఠశాల, కెజిబివి, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. నినాదాలు చేస్తూ గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహించారు. ఈ నెల 22 వరకు జరిగే వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, డిప్యూటీ తహసీల్దార్ జవహర్‌నాయక్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, శ్రీకళ, మౌలానా, మిరాజుద్దీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు చేపట్టిన రిలే దీక్ష శనివారం 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శాసనసభలో విఆర్ఎలకు ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. విఆర్ఓలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన నేపథ్యంలో విఆర్ఎలకు మరింత పనిభారం పెరిగినందున వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు శ్రీనివాస్, వెంకన్న, నాగమణి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలతో పేదల బతుకులు భారం

అనంతగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరల వలన దేశంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. దేవానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పద్మావతిరెడ్డి ఆదేశాల మేరకు ఆజాద్ కా గౌరవ్ పేరిట చేస్తున్న పాదయాత్ర శనివారం అమీనాబాద్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రచించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌దన్నారు. దేశ సైనికుడిగా సైన్యంలో పనిచేసి తమ జీవితాలను ప్రజా సేవకే అంకితమని, ఎమ్మెల్యేగా, మంత్రిగా వేల కోట్ల రూపాయలతో గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో ఉత్తమ్ కృషి ఎనలేనదన్నారు. అరాచక పాలన అందిస్తున్న బిజెపి, టిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, వాసు, దారావత్ రామా, గుర్రం వెంకటరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, రామకోటయ్య, నాగుల్‌మీరా, కుమ్మరి గురవయ్య, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నోచుకోని పైప్‌లైన్

అనంతగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని వసంతాపురం గ్రామపంచాయితీ ఆవాస గ్రామమైన తెల్లబెల్లి తండాలో వాటర్ పైప్‌లైన్ లీకేజీ అయి మంచి నీరు కలుషితం అవుతుందని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు సర్పంచ్‌కు, కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఎవరి ఇంటి ముందు వారే పైప్‌లైన్ లీకేజీలను మరమ్మత్తు చేసుకుంటున్నామన్నారు. గ్రామపంచాయితీ అందించే నీరు కలుషితం అవడం వలన రోగాల బారిన పడాల్సి వస్తుందని భయం భయంతో ప్రత్యామ్నాయం లేకపోవడం వలన నీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మరమ్మత్తులు చేపట్టి తాగు నీటిని అందించాలన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

నడిగూడెం, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని రత్నవరం గ్రామంలో ఇంటి నుండి అదృశ్యమైన వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైనట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాంపాటి శ్రీను(36) నాలుగు రోజుల క్రితం ఇంటి నుండి అదృశ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ కోసం వెతకగా అదే గ్రామంలోని ఒక తోటలో కొబ్బరిచెట్టు ఎక్కుతూ కిందపడి మృతి చెందినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతుడి తండ్రి నాగయ్య ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

### వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

కోదాడ రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత స్వతంత్ర 75 సంవత్సరాల వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిఎస్‌పి ఎస్. విజయలక్ష్మి, లీగల్ మెట్రాలజీ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పట్టణంలోని లీగల్ మెట్రాలజీ శాఖ, రేషన్, గ్యాస్ డీలర్స్, కిరాణ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్, పెట్రోల్ బంకుల ఆధ్వర్యంలో తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం అనంతగిరి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అనాధులు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన తల్లి జ్ఞాపకార్థం ఆశ్రమానికి సీలింగ్ ఫ్యాన్‌ను బహుకరించారు. తన పిలుపు మేరకు ఇలా పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు, తదితర శుభకార్యాలు అనాధ వృద్ధాశ్రమంలో నిర్వహించి వారికి ఒక రోజు ఆకలి తీర్చడం శుభపరిణామమన్నారు.

## లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించినట్లు, జిల్లా వ్యాప్తంగా 7 సివిల్ కేసులు, 6759 క్రిమినల్ కేసులు, 2 బ్యాంకుకు సంబంధించి పిఎల్‌సి కేసులను పరిష్కరించినట్లు జిల్లా కేంద్రమైన భువనగిరి కోర్టులో 1399 కేసులను పరిష్కరించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాసమితి అధ్యక్షు బి.బాలభాస్కర్‌రావు తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతిదేవి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి.నాగేశ్వర్‌రావు, స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, ఎసిపి ఎస్.వెంకట్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బల కేశవరెడ్డి, కార్యదర్శి రామిరెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

ప్రజలు, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మండల న్యాయసేవ సమితి అధ్యక్షులు వి.బాలభాస్కర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో భువనగిరి న్యాయసేవ అధికార సమితి, ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల ఎన్‌సిసి, న్యాయవాదుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ తమ హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తులు వివిధ చట్టాలపై అవగాహన కల్పించడమే కాక విద్యార్థులు అడిగిన చట్టపరమైన అంశాలపై తగు రీతిగా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె.మారుతిదేవి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి.నాగేశ్వర్‌రావు, స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, భువనగిరి ఎసిపి వెంకట్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బొబ్బల కేశవ్‌రెడ్డి, కార్యదర్శి రామిరెడ్డి, ఎన్‌సిసి క్యాప్టెన్ జగన్నాథం, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలో ఫ్రీడం ర్యాలీ

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో బాగంగా భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఫ్రీడం ర్యాలీని మున్సిపల్ చైర్మన్ ఎనబోయి అంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో భాగంగా జిల్లా యువజన సంక్షేమశాఖ, జిల్లా విద్యాశాఖ, భువనగిరి మున్సిపాలిటీ, పోలీసు సిబ్బందితో స్వాతంత్ర్య వజ్రోత్సవ ఫ్రీడం ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా 300 మీటర్ల పొడవుగల జాతీయ పతాకాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులచే ప్రదర్శన నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రెండు వారాలపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ పతాక ర్యాలీ అందరిని ఆకట్టుకుందని అన్నారు. అలాగే భువనగిరి ఖిల్లాపై జెండా ప్రదర్శన పలువురిని అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఎసిపి వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, పట్టణ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్లు ఎవి కిరణ్‌కుమార్, పంగరెక్కల స్వామి, శేఖర్, వడిచెర్ల లక్ష్మీకృష్ణయాదవ్, పాండు, వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రెటరి విజయసాగర్, శాంతిట్రాక్ సభ్యులు శ్రీను, కుమార్, అయిలయ్య, మల్లిఖార్జున్, అనిల్, కోకో అసోసియేషన్ జనరల్ సెక్రెటరి నాతి క్రిష్ణమూర్తి, యువజన సంఘం అధ్యక్షులు కరణ్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ చేనేత ఐక్యవేధిక ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అంకం పాండు

పోచంపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

భూదాన్‌పోచంపల్లి పురపాలిక కేంద్రానికి చెందిన భువనగిరి నియోజకవర్గం చేనేతసెల్ కన్వీనర్ అంకం పాండును జాతీయ చేనేత ఐక్యవేధిక ఆర్గనైజర్ సెక్రెటరీగా నియమిస్తూ శనివారం జాతీయ చేనేత ఐక్యవేధిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంకం పాండు మాట్లాడుతూ చేనేత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వైఎల్ఎన్ఎస్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

భువనగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త :

యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి అర్బన్ బ్యాంక్ 48వ సర్వసభ్య సమావేశం బ్యాంకు చైర్మన్ జైని రమేశ్ అధ్యక్షతన శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి నడుస్తుందని, 2021-22 సంవత్సరానికి గాను వాటాదారులకు 15 శాతం డివిడెంట్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం ప్రమాదభీమా పథకం క్రింద వాటాదారులైన కొల్పుల రామస్వామి, మెతుకు సతీష్‌కుమార్, శ్రీనివాసరావు నామినీలకు 50వేల చొప్పున చెక్కులను అందించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మండడి వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు మండడి పద్మ, నువ్వుల సుధాకర్, ఆబోతుల గండేశ్వర్‌రావు, సోమ రాజిరెడ్డి, మంచికంటి రవికుమార్, మంచాల ప్రభాకర్, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వనిత వనమాల తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవవేడుకల ర్యాలీ

అడ్డగూడూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :

మండలంలోని చౌళ్ళ రామారం గ్రామంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా అంగన్‌వాడీ విద్యార్థులతో గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వేడుకలు 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో దేశభక్తిని పెంపొందించుటకు, జాతీయ ఐక్యతను చాటుటకు వజ్రోత్సవ వేడుకలు దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మనగోటి జోజీ, ఎంపిపి దర్శనాల అంజయ్య, అంగన్‌వాడి టీచర్ రాయల నిరీక్షణ, ఏఎన్ఎం మరియ రాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మల్లేశ్, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ ధర్మరక్షణ పేరుతో ఊరూరు తిరుగుతూ ధర్మరక్షణ సమితి సభ్యురాలు చిత్తలూరి లింగమ్మ చౌళ్ళరామారం గ్రామంలో శనివారం గ్రామపెద్దలకు గ్రామధర్మరక్షణ చాటుతూ రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల ర్యాలీ

మోటకొండూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ఎస్ఐ ఆర్.మధుసూదన్ ఆధ్వర్యంలో సుమారు 100 మందితో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ కిషన్, ఏఎస్ఐ దేవేందర్ పోలీసు సిబ్బంది జాన్‌రెడ్డి, మధు, ఉపాధ్యాయులు కొరటికంటి వినోద్‌కుమార్, గడసంతుల మధు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ అవార్డు ప్రధానం

ఆత్మకూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండలకేంద్రానికి చెందిన నాటక కళాకారుడు ఫైళ్ళ పద్మారెడ్డి సహితీ అవార్డుకు ఎంపిక అయ్యారు. తెలంగాణ రాష్ట్ర పుడమి సాహిత్యవేదిక 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా స్ఫూర్తిశిఖరం జాతీయ విశిష్ట అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.వేణుగోపాలచారి, రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరిశంకర్‌లు పద్మారెడ్డికి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ భారతి సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి రాంరెడ్డి, స్థానిక సర్పంచ్ జె.నగేశ్, ఎంపిటిసి యాస కవిత, శ్రీరామలింగేశ్వర నాట్యకళామండలి సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఆలేరులో అభివృద్ధి శూన్యం : బీర్ల

బొమ్మలరామారం, ఆగస్టు 13 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వంలో ఆలేరు అభివృద్ధిలో శూన్యమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం నాడు మండలంలోని మర్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ గుడి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసి లక్షరూపాయలను విరాళంగా ఇచ్చారు. ఆలయ కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. మునుగోడులో ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీర్ల యువసేన ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బీర్ల సత్యనారాయణ, జితేందర్‌రెడ్డి, జంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండకు నిధుల వరద

ఏకకాలంలో జీవో నెంబర్ 244 ద్వారా 233.82కోట్లు విడుదల

నల్లగొండ టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణాభివృద్ధికి నిధుల వరద తాకిడి మొదలైంది. రహదారుల విస్తరణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో నెంబర్ స్థానంలో నిలిచిన పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముందెన్నడూ లేనీ రీతిలో నిధుల వర్షం కురిపించారు. ఏకకాలంలో 233.82కోట్లు విడుదల చేయడం నల్లగొండ చరిత్రలోనే చారిత్రాత్మకమైన సంఘటనగా చెప్పుకోవచ్చని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఆగిఉన్న బస్సును ఢీ కొట్టిన లారీ

**ఒకరు మృతి.. మరొక్కరికి తీవ్ర గాయాలు**

**ఆలేరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

ఆర్టీసి బస్సు-లారీ ఢీకున్న ప్రమాదంఒల ఒకరు మృతి చెందగా, మరొక్కరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆలేరు మండలం కందిగడ్డ శివారులో హైద్రాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జనగాం జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన దండబోయిన నవీన్(45) జనగాం ఆర్టీసి బస్సు డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. శనివారం తెల్లవారు జామున వరంగల్ బస్ డిపోకు చెందిన రాజదాని బస్ ఆలేరు శివారులోని కందిగడ్డ శివారులోని హైద్రాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై రిపేరుతో ఆడిపోయింది. వరంగల్ డిపోకు చెందిన మెకానిక్ కె.నవీన్‌తో కలిసి మృతుడు దండబోయిన నవీన్ ఇద్దరు కలిసి వచ్చి రోడ ఉడ పక్కన ఉన్న రాజదాని బస్సుకు మరమ్మత్తులు చేస్తుండగా, తెల్లవారు జామున సుమారు 3.30 గంటల ప్రాంతంలో వరంగల్ నుంచి హైద్రాబాద్‌కు అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చిన లారీ డ్రైవర్ వట్టి మల్లేశం ఆర్టీసి బస్సును వెనుకనుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో దండబోయిన నవీన్ తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందగా, మరో మెకానిక్ కె.నవీన్‌కు తీవ్ర గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం నీమ్స్ ఆప్పత్రికి తరలించారు. మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఎండి.ఇద్రీస్ అలీ తెలిపారు.

# చౌటుప్పల్‌లో కలకలం

**రాజగోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు**

**చౌటుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో మునుగోడు నిన్ను క్షమించదు అంటూ గుర్తు తెలియని వ్యక్తులు మున్సిపాలిటీలో, కొయ్యలగూడెం స్టేజి వద్ద వేసిన పోస్టర్లు కలకలం సృష్టించింది. ఈ వాల్ పోస్టర్లను చూసిన కోమటిరెడ్డి అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇందుకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, వాల్ పోస్టర్లను చింపివేశారు. ఈ మేరకు ఉబ్బు వెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు దుండగులను శిక్షించాలంటూ పోలీసుకలు ఫిర్యాదు చేశారు.

# స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఫ్రీడం ర్యాలీ

**నల్లగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, స్వతంత్ర భారత దేశంలో ప్రజలు నేడు ఆనందంగా ఉన్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర సమరయోధుల చరిత్రను, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజలకు తెలియజేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి నిర్ణయించారని తెలిపారు. స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఫ్రీడం ర్యాలీలో ఎన్ఎస్ఎస్ఎన్‌సిపి స్కౌట్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్‌జి కళాశాల నుండి రామగిరి మీదుగా క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ఫ్రీడం ర్యాలీని ఎన్‌జి కళాశాల వద్ద నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటం, స్వాతంత్ర్య చరిత్రను బావి తరాలకు తెలియ చేయవలసిన అవసరం ఉందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మ గాంధీ కన్న కలలను నిజం చేయాల్సిన అవసరం ఉందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సాధిస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు నెర్రెలు బారిన ఇక్కడి నేలలు ప్రస్తుతం ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరాతో పచ్చని పంటలతో కలకలలాడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభ్యున్నతి , సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న కళాభారతి నమూనా చిత్రాన్ని ఎమ్మెల్యే ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జెడ్పిసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, నల్లగొండ ఆర్డీఓ జగన్నాథరావు, జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి, డిఆర్‌డిఓ కాళిందిని, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి మక్బూల్ అహ్మద్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కార్మికశాఖ డిప్యూటి కమీషనర్ రాజేంద్ర ప్రసాద్, పౌరసరఫరాల డిఎం నాగేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కమీషనర్ కెవి.రమణాచారితో పాటు పలువురు మునిసిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం జానపద కళా ప్రదర్శనలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు నల్లగొండ పట్టణంలో సెయింట్ అల్ఫాన్‌సెస్ హైస్కూల్‌లో జానపద కళాకారుల అద్భుత ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులను, అధికారులందరిని వారి కుటుంబ సభ్యులు, కార్యాలయ సిబ్బందితో సహా హాజరు కావలిసిందిగా ఆయన కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కూడా నేడు జానపద కళాకారుల ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

# నేనంటే గిట్టనివాళ్లే చేస్తున్నారు

- -చౌటుప్పల్, నారాయణపురం మండల కేంద్రాల్లో ఆరోపణలు చేస్తూ పోస్టర్లు వేశారు
- -రాత్రికి రాత్రి ఆటోల్లో పిరికిపందల్లా వచ్చి అతికించిపోయారు
- -రాజగోపాల్ అమ్ముడు పోయారంటూ అందులో ఉంది
- - డబ్బులు, పదవి కోసం అయితే 12మంది ఎమ్మెల్యేలు పోయిన నాడే పార్టీ మారేవాడిని
- -పార్టీలో అవమానాలు ఎదురైనా పోరాటం చేస్తున్నా



**నల్లగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

నేనంటే గిట్టనివాళ్లే మండల కేంద్రాల్లో పోస్టర్లు అంటిస్తూ నాపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం చండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్, నారాయణపురం మండల కేంద్రాల్లో ఆరోపణలు చేస్తూ పోస్టర్లు వేశారు. రాత్రికి రాత్రి ఆటోల్లో పిరికిపందల్లా వచ్చి అతికించిపోయారు. రాజగోపాల్ అమ్ముడు పోయారంటూ అందులో ఉంది. డబ్బులు, పదవికోసం అయితే 12 మంది ఎమ్మెల్యేలు పోయిన నాడే పార్టీ మారేవాడిని అని, పార్టీలో అవమానాలు ఎదురైనా పోరాటం చేస్తున్నా అని తెలిపారు. భూనిర్వాసితులకు న్యాయం చేయమని, రోడ్లు నిర్మించాలని, గ్రామాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, బెల్ట్ షాపులు తొలగించాలని, చౌటుప్పల్‌లో కాలుష్యంపై పోరాటం చేస్తూనే ఉన్నా పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల రీ డిజైనింగ్లఓ అవినీతిపై పోరాటం చేశా అని తెలిపారు. నిజంగా అమ్ముడుపోయే వ్యక్తి ప్రభుత్వంపై పోరాటం చేస్తాడా అని అన్నారు. ఒక పార్టీ గెలిచి పార్టీ ఫిరాయించిన వ్యక్తులను పట్టించుకోలేదు అన్నారు. అవినీతి, కుటుంబ పాలన పోవాలనే పార్టీ మారుతున్నారనా న్నరు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. మునుగోడు ప్రజలకు అన్యాయం జరుగుతుంది కాబట్టే రాజీనామా చేస్తే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. గట్టుప్పల్ మండలాన్ని మూడున్నరేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అమీత్‌షాని కలవగానే మండలాన్ని ఇవ్వలేదా గుర్తు చేశారు. నా రాజీనామా వల్ల ఎన్నో మార్పులు వస్తున్నాయన్నారు. సోనియా గాంధీ అంటే గౌరవం అని తెలిపారు. మునుగోడు ప్రజలు నా వెంట ఉన్నారనే ఇలాంటి పనిచేస్తున్నానని తెలిపారు. నాకు వస్తున్న ఆదరణ చేసే ఇలాంటి పనులు చేస్తున్నారన్నారు. గతంలో టిఆర్ఎస్ నుంచి ఎన్నో ఆఫర్లు వచ్చినా పోలేదు అన్నారు. అలాంటిది ఇప్పుడు కాంట్రాక్టులు కోసం పార్టీ మారుతానా అన్నారు. నిజాయితీగా నైతిక విలువలకు కట్టుబడి బిజెపిలో చేరుతున్నా అన్నారు. టైంకి జీతాలు రావాలన్నా ఉద్యోగాలు రావాలన్నా, బతుకులు బాగు పడాలన్నా బిజెపిలో చేరుతున్నారన్నారు. కాంట్రాక్టుల కోసమే పార్టీ మారుతున్నానని రుజువు చేయమని గతంలోనే సవాల్ విసిరినా ఎవరూ ముందుకు రాలేదు అన్నారు. నేను తప్పు చేయలేదని గుడిలో ప్రమాణం చేస్తానని అన్నారు. దొంగచాటున పోస్టర్లు అంటించడాన్ని మునుగోడు ప్రజలు గమనిస్తున్నారన్నారు. రేపు గెలిచేది నేను కాదు మునుగోడు ప్రజలు అన్నారు. రాబోయే రోజుల్లో మునుగోడులో తీర్పు తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలుస్తుందన్నారు. మీరు చేసే తప్పుడు ప్రచారాల వల్ల తెలంగాణ నష్టపోతుందన్నారు. ఇది చరిత్రలో నిలబడబోయే ఎన్నికన్నారు. అమ్ముడు పోయానని మీ దగ్గర రుజువులు ఉంటే 24గంటల్లో తీసుకరావాలన్నారు. ఎక్కడికి రమ్మంటే అక్కడి వస్తానన్నారు. ఈనెల 21న మధ్యాహ్నం మూడు గంటలకు అమీత్‌షా మునుగోడుకు వస్తున్నాడు అన్నారు. ఇది ధర్మయుద్ధానికి శంఖారావం పూరించబోతున్నారన్నారు. మూడు లక్షల మందితో బహిరంగ సభ ఉండబోతుందన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ బాగు కోరుకునే వారంతా రావాలన్నారు. సోనియా గాంధీ అంటే గౌరవం ఉందని చాలాసార్లు చెప్పానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తేనే ఆలోచిస్తా

**ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**నల్లగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

అద్దంకి దయాకర్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తేనే ఆలోచిస్తానని భువనగిరి ఎం పీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం గిరికబావిగూడెం ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఇక్కడి ప్రజల పాత్ర ఎంతో ఉందని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలో గిరికబావిగూడెంలో పంచముఖ ఆంజనేయ స్వామి, ఆదిత్యాది నవగ్రహ సహిత, జీవధ్వజ శిఖర ప్రతిష్టా మహోత్సవ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా పంచతంత్ర శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం గిరికబావిగూడెంలో గ్రామంలో నిర్మించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి దేవాలయానికి దూపదీప నైవేద్యం కింద అర్చకుడిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ దేవాలయ అభివృద్ధికి తన వంతుగా పూర్తిగా సహకారం అందిస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే మరోసారి ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మారోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జిల్లా అంజిరెడ్డి, రాంరెడ్డి, శివారెడ్డి, మదు, సంపత్, భూపాతిరెడ్డి, గురిజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**నల్లగొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

భారత స్వతంత్రం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవ వారోత్సవాలలో భాగంగా నేడు జిల్లా ఎస్‌పి రెమా రాజేశ్వరీ ఆధ్వర్యంలో దాదాపు 500మంది సిబ్బందితో నల్లగొండ పట్టణంలోని బైక్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి క్లాక్ టవర్, డిఈఓ కార్యాలయం ముందుగా, మిర్యాలగూడ రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్, రామగిరి, శివాజీనగర్ మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మన రాబోవు తరాల గురించి భారత జాతి ఖ్యాతిని స్వతంత్ర పోరాటం యొక్క ఫలితాలను స్వాతంత్రం యొక్క ప్రాముఖ్యతను తెలియపర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఇప్పుడు మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్ర వెనుక ఎంతో మంది మహానుభావుల వెలకట్టలేని ప్రాణత్యాగం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి సురేష్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**జన్మదినోత్సవ శుభాకాంక్షలు**

కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు



శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారు
శాసనసభ్యులు, కోదాడ



చుండూరు వెంకటేశ్వరరావు
ఎంపిపి, అనంతగిరి



గింజుపల్లి రమేష్
ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, అనంతగిరి

**జన్మదినోత్సవ శుభాకాంక్షలు**



విద్యావంతుడు, యువకుడు, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారు
శాసనసభ్యులు, కోదాడ



ముత్తవరపు రమేష్,
పిఎసిఎస్ చైర్మన్, చిమిర్యాల

**జన్మదినోత్సవ శుభాకాంక్షలు**



ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు



శ్రీమతి గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ , సర్పంచ్,నడిగూడెం



శ్రీ దాసరి శ్రీనివాస్

**జన్మదినోత్సవ శుభాకాంక్షలు**



విద్యావంతుడు, యువకుడు, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్యయాదవ్ గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు